

మీ జీకే.. ఏకేనా?

# కరెంట్ మీటర్

**1** ఆఫ్రికా ఖండ దేశం గాబన్‌లో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. వీటిలో ఘన విజయం సాధించిన సైనికుడి పేరేంటి?

**2** న్యూయార్క్ నగరంలోని హడ్సన్ నదిలో హెలికాప్టర్ కూలిపోవడంతో ఏప్రిల్ 10న సాంకేతిక దిగ్గజం సీమెన్స్ సీఈవో మరణించాడు. అతని పేరేంటి?

**3** కబడ్డీ జాతీయ జట్టుకు నాగర్‌కర్నూల్ జిల్లా పదర గ్రామానికి చెందిన యువతి ఎంపికయ్యింది. ఆమె పేరేంటి?

**4** చైనాలోని షెన్‌జెన్ నగరంలో జరిగిన 'మిసెస్ గ్లోబ్ ఇంటర్నేషనల్-2025' పోటీల్లో భారత్‌కు చెందిన మహిళ తొలిసారి విజేతగా నిలిచారు. ఆమె ఎవరు?

**5** ప్రపంచ సాహిత్యంలో విశిష్టమైన పురస్కారాల్లో ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ ఒకటి. 2025 ఏడాదికి కర్నాటకకు చెందిన ఓ రచయిత పుస్తకం షార్ట్ లిస్ట్‌కు ఎంపికైంది. అదేంటి?

**6** ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్ ముఖ్య పరిపాలనాధికారి ఏప్రిల్ 8న మరణించారు. ఆ ఆధ్యాత్మికవేత్త ఎవరు?

**7** భారతదేశానికి చెందిన ఓ అపూర్వ వజ్రాన్ని మే 14న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగే 'క్రిస్టీస్ మాగ్నిఫిసెంట్ జువెల్స్' ప్రదర్శనలో వేలం వేయనున్నారు. ఆ వజ్రం ఏది?

**8** సినీరంగంలో ఆస్కార్ అవార్డులు ఎంతో ప్రతిష్ఠాత్మకం. స్టంట్ డిజైన్ పేరుతో కొత్త కేటగిరీకి అవార్డు ఇవ్వనున్నట్టు అకాడమీ కమిటీ ఇటీవల ప్రకటించింది. ఎప్పటినుంచి?

**9** బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చే విశిష్ట గౌరవం నైట్‌హుడ్. ఇది అందుకున్న వారి పేరు ముందు 'సర్' వచ్చి చేరుతుంది. ఇటీవల ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్‌కు నైట్ హుడ్ ఇవ్వనున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ ఆటగాడు ఎవరు?

**10** ఏప్రిల్ 11న ఫటో అనే ఆడ గొరిల్లా తన 68వ పుట్టినరోజు జరుపుకొంది. భూమ్మీద జూపార్కుల్లో జీవించి ఉన్న అతిపెద్ద వయసుదిగా గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకున్న ఆ గొరిల్లా ఏ పార్కులో ఉంది?




## జవాబులు

1. బ్రైస్ ఓలిగి ఎన్‌గుయేమా
2. అగస్టీన్ ఎస్కోబార్
3. బండి నందిని
4. అనురాధ గార్గ్
5. బాను ముష్తాక్ కథానికల సంకలనం 'హార్ట్ ల్యాంప్'
6. 'రాజయోగిని' దాదీ రతన్ మోహిని (101)
7. ద గోల్కొండ బ్లూ
8. 2028లో వందో ఆస్కార్ అవార్డుల సందర్భంగా (2027 సినిమాలకు ఇస్తారు)
9. పేస్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్
10. జర్మనీ రాజధాని బెర్లిన్ జూపార్కులో